## బదిలీపై వెళ్లిన ఆర్థోపెడిక్ ప్రొఫెసర్లకు సన్మానం

వైద్యులను సన్మానిస్తున్న జీజీహెచ్ సూపరింటెండెంట్ ప్రతిమారాజ్, వైద్యులు

ఖలీల్‌వాడి, ఆగస్టు 25 : జిల్లాకేంద్రంలోని జీజీహెచ్ నుంచి బదిలీపై వెళ్లిన ఆర్థోపెడిక్ వైద్యులు నాగేశ్వర్‌రావు, పీఎల్.శ్రీనివాస్‌ను సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమారాజ్ ఆధ్వర్యంలో ఆదివారం సన్మానించారు. దవాఖానలో వారు అందించిన సేవలు మరువలేనివన్నారు. దవాఖానలో ఎంతో మంది రోగులకు సమన్వయంతో శస్త్రచికిత్సలు చేయడంతోపాటు ప్రపంచ ఆర్థరైటిస్ దినోత్సవం సందర్భంగా పేదలకు ఒకేరోజు 10 మందికి మోకాలు కీళ్ల మార్పిడి శస్త్రచికిత్స చేశారని, ఇప్పటివరకు 300మందికి పైగా మోకాలు కీళ్లు మార్పిడి శస్త్రచికిత్స చేశారని తెలిపారు. వారిని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నవనాథ్ సిద్ధేశ్వర ఆలయంలో పూజలు

మోస్రా (చందూర్), ఆగస్టు 25 : మోస్రా మండలంలోని చింతకుంట గ్రామంలో ఉన్న నవనాథ్ సిద్ధేశ్వర స్వామి ఆలయంలో ఈనెల 19 నుంచి ప్రత్యేక పూజలు కొనసాగుతున్నాయి. ప్రతి ఏటా శ్రావణమాసంలో పూజలు, భజన, నాటికలు నిర్వహిస్తామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. స్వామివారిని దర్శించుకునేందుకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ , మహారాష్ట్ర, కర్ణాటక నుంచి తరలిస్తున్నారు. నేడు (సోమవారం) ఉత్సవాలు ముగియనున్నాయని, అన్నదానం చేపట్టనున్నట్లు తెలిపారు.

## కొనసాగుతున్న అఖండ శివనామ సప్తాహం

కోటగిరి, ఆగస్టు 25 : మండలకేంద్రంలోని పోచారం కాలనీలో అఖండ శివనామ సప్తాహం కొనసాగుతున్నది. రెండో రోజు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై పూజలు చేశారు. వేద పండితులు ప్రవచనం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఆక్యుప్రెషర్ వైద్యశిబిరం ప్రారంభం

పొతంగల్, ఆగస్టు 25 : మండలకేంద్రంలోని లయన్స్ క్లబ్ ఆఫ్ డైమండ్ కోటగిరి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకుడు గంధపు రాజు ఆదివారం ఏర్పాటు చేసిన ఆక్యుప్రెషర్ వైద్యశిబిరాన్ని పార్టీ మండల అధ్యక్షుడు హెగ్డోలి శంకర్ ప్రారంభించారు. శిబిరం ఏడు రోజుల పాటు కొనసాగుతుందని, గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గంధం పవన్, ఎజాజ్ ఖాన్, కేశ వీరేశం, గంట్ల విఠల్, ధన్‌రాజ్, మన్సూర్, గంధం దత్తు, శ్రీకాంత్, సంతు, లయన్స్ క్లబ్ సభ్యులు తేలు రవికుమార్, శ్రీపత్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి ఎదుట నిలిపిన బైక్ చోరీ

వినాయక్‌నగర్, ఆగస్టు 25 : నగరంలోని గుర్బాబాది రోడ్డులో తన ఇంటి ఎదుట నుంచి బైక్‌ను ఎత్తుకెళ్లారని బాధితుడు కిరణ్ త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం ఫిర్యాదు చేశాడు. పది రోజుల క్రితం బైక్‌ను ఇంటి ఎదుట నిలిపి ఉంచగా.. గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేసినట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహేశ్ తెలిపారు.

# ద్విచక్రవాహనదారులు హెల్మెట్ ధరించాలి

### హెల్మెట్ ధారణ, ట్రాఫిక్ నిబంధనలపై పోలీసుల అవగాహన

ఆర్టీసీ డిపో-1 వద్ద అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ సీఐ వెంకటనారాయణ

దొన్కల్ గ్రామంలో అవగాహన కల్పిస్తున్న ఎస్సై విక్రమ్

భీమ్‌గల్‌లో అవగాహన కల్పిస్తున్న ఎస్సై మహేశ్

వినాయక్‌నగర్/ మోర్తాడ్/ భీమ్‌గల్/ బాల్కొండ, ఆగస్టు 25 : ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్‌ను ధరించాలని ట్రాఫిక్ సీఐ వెంకటనారాయణ సూచించారు. జిల్లాకేంద్రంలోని ఆర్టీసీ డిపో -1 వద్ద సిబ్బందితో కలిసి హెల్మెట్ ప్రాధాన్యతపై వాహనదారులకు ఆదివారం అవగాహన కల్పించారు. హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడిపితే జరిగే అనర్థాలను వివరించారు. నగరంలోని న్యాల్‌కల్ రోడ్డు చౌరస్తా వద్దటూ టౌన్ ఎస్సై యాసిర్ అర్ఫాత్ ఆధ్వర్యంలో, కంఠేశ్వర్ చౌరస్తా వద్ద త్రీ టౌన్ ఎస్సై నర్సయ్య సిబ్బందితో కలిసి హెల్మెట్ ధారణ, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించి, పోలీసులకు సహకరించాలని కోరారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేయడంతోపాటు జరిమానా విధిస్తామని హెచ్చరించారు.

ద్విచక్ర వాహనాలు నడిపే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని మోర్తాడ్ ఎస్సై విక్రమ్ సూచించారు. దొన్కల్ గ్రామంలో ప్రజలకు హెల్మెట్‌పై అవగాహన కల్పించారు. నంబర్‌ప్లేట్ లేని వాహనాలు నడపకూడదని సూచించారు. భీమ్‌గల్ మండల కేంద్రంలో వాహనదారులకు ఎస్సై మహేశ్ హెల్మెట్ వినియోగంపై అవగాహన కల్పించారు. బాల్కొండ మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో హెడ్‌కానిస్టేబుల్ జయంత్ గ్రామస్తులకు అవగాహన కల్పించారు. యువత గంజాయికి అలవాటు పడి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దన్నారు. అత్యవసర సమయాల్లో 100కు డయల్ చేయాలన్నారు. కానిస్టేబుల్ సాయి, హోమ్ గార్డు మల్లేశ్ పాల్గొన్నారు.

# మూడో కల్లు డిపో అక్రమాలపై బహిరంగ చర్చకు సిద్ధం

### గౌడ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్

సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్‌గౌడ్

ఖలీల్‌వాడి, ఆగస్టు 25 : నగరంలోని భవానీ గీతా పారిశ్రామిక సహకార సంఘం సొసైటీలో జరుగుతున్న అక్రమాలపై బహిరంగ చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని గౌడ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. నగరంలోని ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో మూడో కల్లు సొసైటీకి చెందిన గౌడ కులస్తులతో ఆదివారం విలేకరులతో మాట్లాడారు. మూడో కల్లు డిపోలో గీత కార్మికుల పొట్టను కొట్టి, సంఘం బైలాను తుంగలోకి తొక్కి డిపో చైర్మన్ స్వామిగౌడ్ కోట్ల రూపాయల ఆస్తులను సంపాదించారని ఆరోపించారు. స్వామిగౌడే స్థానికేతరుడని తెలిపారు. యజమానులుగా చలామణి అవుతున్న మరో ఇద్దరు కూడా కోట్ల రూపాయలు ఎక్కడి నుంచి సంపాదించారని ప్రశ్నించారు. సదరు ముగ్గురు వ్యక్తులు నెలకు రూ.2 లక్షల చొప్పున వేతనం తీసుకుంటూ, కార్మికులకు కేవలం రూ.4 వేలు, సభ్యులకు రూ.వెయ్యి ఇస్తున్నారని.. ఐదు నెలల నుంచి సభ్యులకు వెయ్యి రూపాయలు కూడా ఇవ్వడం లేదని తెలిపారు. బైలా ప్రకారం వచ్చిన లాభాలల్లో 15 శాతం వాటా కార్మికులకు, 25 శాతం గీతా కార్మికుల సంక్షేమం కోసం ఉపయోగించాలని, సొసైటీ పేరు మీద ఆస్తులు కొనుగోలు చేయాలని తెలిపారు. అక్రమ ఆస్తులపై ఈడీకి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. సమావేశంలో గౌడ సంఘం నాయకులు రాజగోపాల్‌గౌడ్, సిరిగాధ స్వామిగౌడ్, బాబాగౌడ్, అశోక్‌రాజ్‌గౌడ్, అఖిల్‌గౌడ్, రాజ్‌కుమార్‌గౌడ్, సత్యంగౌడ్ పాల్గొన్నారు.

## నేడు కృష్ణాష్టమి

సుభాష్‌నగర్, ఆగస్టు 25 :జిల్లావ్యాప్తంగా వివిధ సంఘాల ఆధ్వర్యంలో నేడు (సోమవారం) శ్రీ కృష్ణుని జన్మదినోత్సవాన్ని నిర్వహించనున్నారు. జిల్లాకేంద్రంలోని అఖిల భారతీయ భగవద్గీత కేంద్ర ప్రచార మండలి-శివాజీ నగర్, గీతా మందిరం, ఇస్కాన్ -కంఠేశ్వర్, ఆర్మూర్‌రోడ్‌లోని మురళీకృష్ణ ఆలయం తదితర ఆలయాల్లో శ్రీకృష్ణ జననం, విష్ణు సహస్రనామ పారాయణం, ప్రత్యేక పూజలు, ధార్మిక ప్రవచనాలు, అన్నదానాలు నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## ఎల్‌వోసీ అందజేత

ఎల్‌వోసీ అందజేస్తున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్

వినాయక్‌నగర్, ఆగస్టు 25 : నగరంలోని శివాజీనగర్ ప్రాంతానికి చెందిన మోహన్ కుటుంబానికి అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ ఆదివారం రూ. 2.50 లక్షల ఎల్‌వోసీని ఆదివారం అందజేశారు. మోహన్ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నాడు. చికిత్స కోసం అర్బన్ ఎమ్మెల్యేను సంప్రదించగా.. సీఎం సహాయనిధికి లేఖ రాసి, మంజూరైన కాపీని అందజేశారు.

## మగ్దూం మోహియుద్దీన్‌కు ఘన నివాళి

ఖలీల్‌వాడి, ఆగస్టు 25 : కార్మిక నాయకుడు, మహాకవి మగ్దూం మోహియుద్దీన్ వర్ధంతిని సీపీఐ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. జిల్లాకేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి రాష్ట్ర నాయకులు భూమయ్య, జిల్లా కార్యదర్శి సుధాకర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నగర కార్యదర్శి ఓమయ్య, రాజేశ్వర్, గంగారాం, రంజిత్, రఘురాం, గంగాధర్, అలీ ఇమ్రాన్, ఫేరోజ్, గంగాధర్ పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలుచేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న మాదిగ ఉద్యోగుల సమాఖ్య జిల్లా కన్వీనర్ తెడ్డు గంగారాం

ఖలీల్‌వాడి, ఆగస్టు 25 : ఎస్సీ వర్గీకరణను రాష్ట్రాల్లో జనాభా ప్రాతిపదికన అమలుచేయాలని మాదిగ ఉద్యోగుల సమాఖ్య జిల్లా కన్వీనర్ తెడ్డు గంగారాం, కో-కన్వీనర్ సిల్మల సురేశ్ అన్నారు. ఆర్ అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో ఆదివారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. సమాఖ్య ప్రతినిధులు గంగారాం, సురేశ్, రమేశ్, నరేందర్, శ్రీనివాస్, రాములు, సూరజ్, భాస్కర్, గంగాధర్ పాల్గొన్నారు.

## నేడు కోటగిరి ఏఎంసీ పాలకవర్గ ప్రమాణ స్వీకారం

కోటగిరి, ఆగస్టు 25 : కోటగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నేడు (సోమవారం) ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ నాయకుడు ఎజాజ్‌ఖాన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏఎంసీ ఆవరణలో నిర్వహించే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ప్రభుత్వ వ్యవసాయ సలహాదారుడు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి, ఆగ్రోస్ ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్, ఎంపీ సురేశ్‌షెట్కార్ హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## నగరంలోని మున్సిపల్ కమిషనర్ పర్యటన

సిబ్బందికి సూచనలు చేస్తున్న మున్సిపల్ కమిషనర్ మకరంద్

కంఠేశ్వర్, ఆగస్టు 25 : నగరంలో మున్సిపల్ కమిషనర్ మకరంద్ పర్యటన కొనసాగుతున్నది. శనివారం రాత్రి 11 నుంచి అర్ధరాత్రి ఒంటి గంట వరకు జిల్లాకేంద్రంలోని రైల్వేస్టేషన్ ప్రాంతంలో పర్యటించారు. ఇండ్లు లేక రోడ్డుపై ఉంటున్న వారిని కలిసి మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆదివారం ఉదయం రఘునాథ చెరువు, ఏబీసీ సెంటర్, సర్కిల్ -2లో పర్యటించి.. అభివృద్ధి పనులు, పారిశుద్ధ్యపై పలు సూచనలు చేశారు. కమిషనర్ సంబంధిత అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## అలరించిన 'బాలగోపాలం'

చిన్నికృష్ణుడు, గోపికల వేషధారణల్లో చిన్నారులు

సుభాష్‌నగర్, ఆగస్టు 25 : జిల్లాకేంద్రంలోని శ్రీనగర్ కాలనీలో ఉన్న అభయాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో సంస్కార భారతి ఆధ్వర్యంలో బాలగోపాలం కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. సుమారు 80 మంది చిన్నారులు చిన్నికృష్ణుడు, యశోద, గోపికల వేషధారణలో ఆకట్టుకున్నారు. శ్లోకాలు, వేషధారణ తదితర విభాగాల్లో ప్రతిభ కనబర్చిన వారికి జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో సంస్కార భారతి అధ్యక్షుడు నరేందర్, కార్యదర్శుడు గంట్యాల ప్రసాద్, ప్రధాన కార్యదర్శి చామకూర శ్రీనివాస్‌రెడ్డి, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. రైల్వేస్టేషన్‌రోడ్‌లోని గీతాభవనంలో ఇస్కాన్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలను నిర్వహించారు. ఇస్కాన్ ప్రతినిధులు రఘుపతి, శ్రీనివాస్, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

### సంక్షిప్తంగా..

- **ఉచిత మెగా వైద్యశిబిరం-** ఖలీల్‌వాడి, ఆగస్టు 25 : నగరంలోని ఇస్లాంపుర, కోజాకాలనీలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్, ప్రైమ్ ది స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు. డెంగీ, మలేరియా వ్యాధుల బారిన పడకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ దామోదర్‌రావు, వైద్యులు రవీంద్రనాథ్, కౌలయ్య, ఖాజా మొహినుద్దీన్, నైశీన్, నవీన్‌తోపాటు ప్రిన్సిపాల్ అబ్దుల్ ముదస్సిర్, రుమాన్ తదితరులు పాల్గొన్నారు.
- **రైతులందరికీ రుణమాఫీ చేయాలి -** ధర్పల్లి, ఆగస్టు 25: కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలని, లేకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతులకు మద్దతుగా నిరసనలు తెలుపుతామని రైతు బంధు సమితి జిల్లా నాయకుడు పీసు రాజ్‌పాల్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఆయన విలేకరులో మాట్లాడారు. రైతు సంఘం నాయకులు ఉన్నారు.
- **ధార్మిక చింతనను పెంపొందించడమే లక్ష్యం-**సుభాష్‌నగర్, ఆగస్టు 25 : ప్రజల్లో భక్తి భావాలు, ధార్మిక చింతనను పెంపొందించడానికి ప్రతి ఆదివారం ఇంటింటా గాయత్రీ యజ్ఞం నిర్వహిస్తున్నట్లు ఇందూరు యజ్ఞ సమితి అధ్యక్షుడు మూఢ నాగభూషణం గుప్తా తెలిపారు. వినాయక్‌నగర్‌లోని కొండ హన్మాండ్లు గృహంలో 823వ గాయత్రీ యజ్ఞాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు. గాయత్రీ యజ్ఞం ప్రాముఖ్యతను ఈ సందర్భంగా ఆయన వివరించారు.
- **నేడు గుర్రాల సరోజమ్మకు సన్మానం-** బోధన్ రూరల్, ఆగస్టు 25: సాలూరా మండల కేంద్రంలోని లైబ్రరీ వద్ద సామాజిక సేవకురాలు, గవర్నర్ అవార్డు గ్రహీత గుర్రాల సరోజమ్మకు సోమవారం సన్మాన కార్యక్రమం ఉంటుందని అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం (లైబ్రరీ) అధ్యక్షుడు స్వామిగౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గుర్రాల సరోజమ్మ లైబ్రరీ వద్ద టాయిలెట్ నిర్మించారని అందుకు దాతకు సన్మానం చేయాలని నిర్ణయించడం జరిగిందన్నారు.
- **భక్తుల పాదయాత్ర -** బోధన్ రూరల్, ఆగస్టు 25: శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని ఆదివారం కల్దుర్కి గ్రామం నుంచి భక్తులు మల్లారం పిట్ల కృష్ణమహరాజ్ ఆలయానికి పాదయాత్రగా బయల్దేరారు. వందలాది మంది భక్తులు భజనలు చేస్తూ వెళ్లారు. ఏటా శ్రావణమాసంలో పాదయాత్రగా వెళ్తామని వారు తెలిపారు. గ్రామపెద్దలు సిరిగిరిరామ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.
- **పర్ణశాలకు రూ.5లక్షలు మంజూరు-** మోర్తాడ్, ఆగస్టు25: మండలంలోని నాగాపూర్ గ్రామంలో హనుమాన్ మందిరంలో పర్ణశాల నిర్మాణానికి రూ.5లక్షలు మంజూరు చేసినందుకు ఆదివారం గ్రామస్తులు ముత్యాల సునీల్‌రెడ్డిని సన్మానించారు.
- **పేకాట స్థావరంపై దాడి -** వేల్పూర్, ఆగస్టు 25: మండల కేంద్రంలో పేకాట స్థావరంపై ఆదివారం స్పెషల్ పోలీసులు మెరుపు దాడి నిర్వహించారు. పేకాటాడుతున్న పలువురిని అదుపులో తీసుకున్నారు. వారి వద్ద నుండి నగదును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామన్నారు.
- **రెడ్డి సంక్షేమ సంఘం పట్టణ కమిటీ కార్యవర్గం -** శక్కర్‌నగర్, ఆగస్టు 25: బోధన్ పట్టణ రెడ్డి సంక్షేమ సంఘం కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జి.లక్ష్మారెడ్డి, ఉపాధ్యక్షులుగా జి.గంగారెడ్డి, పేరం నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పి.వెంకట్‌రెడ్డి, సహాయ కార్యదర్శులుగా టీవీరెడ్డి, నరేందర్‌రెడ్డి, కోశాధికారిగా కె.వెంకట్రాంరెడ్డి, కార్యవర్గ సభ్యులుగా ఎం.కరూర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వి.నాగిరెడ్డి, ఎస్.ముక్కల్‌రెడ్డి, బి.శ్రీరాంరెడ్డి, సలహాదారులుగా న్యాయవాదులు గోపాల్‌రెడ్డి, నర్సింహారెడ్డి, కౌన్సిలర్ తూము శరత్‌రెడ్డి, నాగి రెడ్డితో కమిటీని ఎన్నుకున్నారు.
- **చౌట్‌పల్లి పద్మశాలి సంఘం కార్యవర్గం -** మోర్తాడ్, ఆగస్టు25: కమ్మర్‌పల్లి మండలం చౌట్‌పల్లి గ్రామ పద్మశాలి సంఘం కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. సంఘ అధ్యక్షుడిగా కృష్ణమురళీ, కార్యవర్గ సభ్యులుగా ప్రసాద్, అర్జున్, నితిన్, రమేశ్, కిషన్, మహిళాసభ్యులుగా జయశ్రీ, రాజమణి, సలహాదారులుగా సుదర్శన్, వివేకానంద్, గణేశ్ ఎన్నికయ్యారు.
- **బాల్కొండ వీడీసీ ఎన్నికల -** బాల్కొండ, ఆగస్టు 25: గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడిగా కాంధరపుర రవిని, కార్యవర్గ సభ్యులను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిని వీడీసీ సభ్యులు సన్మానించారు.
- **ఆలయాల్లో జలాభిషేకం-** వేల్పూర్/నందిపేట్, ఆగస్టు 25: అంక్సాపూర్ శివారులోని సంతమల్లన్న ఆలయంలో ఆదివారం వేల్పూర్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో గంగాజలంతో అభిషేక నిర్వహించారు. శ్రావణమాసంలో ఏటా గ్రామ కమిటీ ఆధ్వర్యంలో అభిషేకం నిర్వహిస్తారు. మండల కేంద్రంలోని గంగమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవాన్ని గంగపుత్ర సంఘం సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఆలయంలో గంగాజలంతో అభిషేకం నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు. డొంకేశ్వర్ మండలం జీజీ నడ్కుడలో గ్రామస్తులు గ్రామదేవతలకు గోదావరి జలాభిషేకం చేశారు.
- **ఎంపీ అర్వింద్‌కు శుభాకాంక్షలు-** వినాయక్‌నగర్, ఆగస్టు 25: నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ పుట్టినరోజు సందర్భంగా ఆదివారం రాష్ట్రపతి ద్రౌపతి ముర్మూ, ప్రధానమంత్రి నరేంద్రమోదీ, సీఎం రేవంత్‌రెడ్డి లేఖల ద్వారా శుభాకాంక్షలు తెలిపారు.
- **పాఠశాల కరస్పాండెంట్‌కు 'ఐకాన్' అవార్డు -** మాక్లూర్, ఆగస్టు25: యూనివర్సల్ మెంటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మండలంలోని గుత్ప సీపీఆర్ ఎంఎస్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ నిత్యానందం ఎడ్యుకేషన్ ఐకాన్ ఆఫ్ ది ఇయర్ 2024 అవార్డును శనివారం అందుకున్నారు.
- **ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు-** ఆర్మూర్‌టౌన్,ఆగస్టు25: పట్టణంలోని బాలాజీ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ఆర్మూర్ ఇస్కాన్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. శ్రీ కృష్ణుని లీలలను భక్తులకు వివరించారు. అనంతరం చిన్నారులు ధరించిన వేషధారణ అలరించింది.

## చెక్‌డ్యాంపై నుంచి పారుతున్న నీరు

ధర్మోరా మధ్య వాగులో చెక్‌డ్యాంపై నుంచి పారుతున్న నీరు

మోర్తాడ్, ఆగస్టు25: రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో పాలెం-ధర్మోరా మధ్య పెద్దవాగులో నిర్మించి చెక్‌డ్యాంపై నీరు పారుతోంది. పెద్దవాగు, మొండివాగు నుంచి నీళ్లు రావడంతో చెక్‌డ్యాం వద్ద మత్తడిపై నుంచి నీరు పారుతోంది. ఆదివారం ఈప్రాంతాన్ని ఎస్సై విక్రమ్ సందర్శించారు. చెక్‌డ్యాం మత్తడిపై నుంచి ఎవరూ వెళ్లకూడదని కోరారు.

## అయిలాపూర్‌లో వైద్య శిబిరం

నందిపేట్, ఆగస్టు 25: మండలంలోని అయిలాపూర్ గ్రామంలో సూర్య దవాఖాన ఆధ్వర్యంలో కస్పాశ్యామ్ సహకారంతో ఆదివారం వైద్యశిబిరం నిర్వహించారు. 400 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి హాజరై మాట్లాడారు. విద్యార్థులకు కంటి పరీక్షలు చేసి అద్దాలు ఇవ్వడం అభినందనీయమని అన్నారు.

**సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**

ఆర్మూర్‌టౌన్, ఆగస్టు 25: మండలంలోని పిప్రి గ్రామంలో ఆదివారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి పంపిణీ చేశారు. చెక్కులు అందుకున్న బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.

## పోస్టర్ల ఆవిష్కరణ

పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ప్రగతిశీల మహిళా సంఘం సభ్యులు

మాక్లూర్, ఆగస్టు25: బోర్గాం(కే) గ్రామంలో ప్రగతిశీల మహిళా సంఘం సభ్యులు సీవోడబ్ల్యూ 7వ మహా సభల పోస్టర్లను ఆదివారం ఆవిష్కరించారు. డివిజన్ ప్రధాన కార్యదర్శి దేశెట్టి రాధ మాట్లాడుతూ ఆగస్టు 31, సెప్టెంబర్ 2, 3వ తేదీల్లో హైదరాబాద్‌లో నిర్వహించనున్న 7వ మహా సభలకు మండలం నుంచి మహిళలు తరలిరావాలని కోరారు. 31న ఇందిరా పార్కు వద్ద సభ ఉంటుందన్నారు. కార్యక్రమంలో దేశెట్టి స్నేహిత, పద్మ, సరోజన, కళావతి, సౌమ్య, హరీశ, గంగామణి, మాధురి పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం

నవీపేట, ఆగస్టు 25: మండలంలోని నందిగామలో పేదకుటుంబానికి చెందిన చాకలి ఇందిర అంత్యక్రియలకు ఆదివారం ద్యావాడె మాణిక్‌రావు మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో రూ. 5 వేల ఆర్థిక ఆర్థిక సాయం అందజేశారు. మృతురాలి భర్త సాయిలు నాలుగేండ్ల క్రితం గెండెపోటుకు గురై బైపాస్ సర్జరీ చేయించుకున్నాడని తెలిపారు. ట్రస్టు సభ్యుడు, జన చైతన్య వేదిక జిల్లా అధ్యక్షుడు డి.సంజీవ్, నాయకులు రాజశేఖర్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందిస్తున్న ట్రస్టు సభ్యులు

## రాష్ట్రస్థాయి యోగా పోటీలకు మోడల్ స్కూల్ విద్యార్థిని

రవళి

బాల్కొండ, ఆగస్టు 25: రాష్ట్రస్థాయి యోగా పోటీలకు స్థానిక మోడల్ స్కూల్ టెన్త్ విద్యార్థిని రవళిక ఎంపికైంది. నిజామాబాద్‌లో యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో అండర్ 16 విభాగంలో ప్రతిభ చూపింది. ఈనెల 30 నుంచి సెప్టెంబర్ 1 వరకు హైదరాబాద్‌లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో విద్యార్థిని పాల్గొంటుందని స్కూల్ పీడీ ముత్తెన్న, ప్రిన్సిపాల్ శంకర్ తెలిపారు. విద్యార్థినిని ఉపాధ్యాయులు అభినందించారు.

## పీఆర్టీయూ టీఎస్ అసోసియేట్ అధ్యక్షుడిగా సుధాకర్

సుధాకర్

ఏర్గట్ల, ఆగస్టు 25: తడ్‌పాకల్ జడ్పీ ఉన్నత పాఠశాలలో భౌతిక శాస్త్రం ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న మైసాల సుధాకర్‌ను పీఆర్టీయూటీఎస్ అసోసియేట్ ఏర్గట్ల మండల అధ్యక్షుడిగా నియమించినట్లు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పొద్దుటూరి మోహన్‌రెడ్డి, వెంకటేశ్వర్లు గౌడ్ తెలిపారు.

## వివాహిత అదృశ్యం

ప్రతిమ

శక్కర్‌నగర్, ఆగస్టు 25: బోధన్ పట్టణంలోని రాకాసీపేట్‌లో నివాసం ఉంటున్న వివాహిత అదృశ్యమైనట్లు బోధన్ పట్టణ సీఐ సంద్ర వీరయ్య ఆదివారం తెలిపారు. సీఐ కథనం మేరకు.. మహారాష్ట్రకు చెందిన చండేశ్వర్ ఆర్మాన్ తన భార్య ప్రతిమతో కలిసి బోధన్‌లోని రాకాసీపేట్‌లో నివాసం ఉంటున్నాడు. కూలీ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న వీరికి ఏడాదిన్నర కూతురు ఉంది. చండేశ్వర్ ఆర్మాన్ ఈనెల 24 పనులకు వెళ్లి సాయంత్రం ఇంటికి వచ్చేసరికి తన భార్య కనిపించలేదు. బంధువులకు ఫోన్‌చేసి ఆరా తీసినా ఆచూకీ లభించలేదు. ఆదివారం బోధన్ పట్టణ